క్లుప్తంగా

మానవతా విలువలపై నడక



మానవతా విలువలపై నడక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

రాజానగరం: మండలంలోని పాలచర్లలో సాయిరామ్ బాలవికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మానవతా విలువలపై నడక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుప్రాయం నుంచి చిన్నారులకు మానవతా విలువలపై అవగాహన కలిగించడం ద్వారా వారిని సమాజహితం కోరేవారుగా తయారుచేయడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నిర్వాహకులు ఎస్‌వీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. పాలచర్ల, లాలాచెరువు హెచ్‌బీ కాలనీ, గాదరాడ, దోసకాయలపల్లికి చెందిన సుమారు వంద మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

సీతానగరం: మండలంలోని చినకొండేపూడిలో గల శ్రీషిర్డీసాయిబాబా వసతి మందిరం ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం వసతి మందిరం చలివేంద్రంలో దాత సీహెచ్ వెంకట సుబ్రహ్మణ్యం సహకారంతో మజ్జిగను అందించారు.

సారా, మద్యం సీసాలతో ఆరుగురి అరెస్టు

మధురపూడి: కోరుకొండ సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సర్కిల్ కార్యాలయం పరిధిలో సారా, మద్యం సీసాలు విక్రయిస్తున్న ఆరుగురిని ఆదివారం అరెస్టు చేశారు. సెబ్ జిల్లా అధికారి పిట్టా సోమశేఖర్ ఆదేశాల మేరకు సీఐ కె.బంగారురాజు ఆధ్వర్యంలో సీతానగరం, గోకవరం, కోరుకొండ మండలాల్లో దాడులు నిర్వహించి నిందితుల నుంచి 115 లీటర్ల సారా, 31 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సారా, బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలను అరికట్టే కార్యక్రమంలో భాగంగా కోరుకొండ సెబ్ అధికారులు గత మూడురోజులుగా విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సంక్షేమ పాలన

దేవరపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని కృష్ణంపాలెం, ధుమంతునిగూడెం, కొత్తగూడెం, రామన్నపాలెం, అచ్చియపాలెం, బుచ్చియపాలెం, దేవరపల్లి గ్రామాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకూ ఉత్సాహంగా ఈ ప్రచారం సాగింది. రాత్రి దేవరపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించిన సభలో మంత్రి వనిత ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. సంక్షేమ పాలన మళ్లీ పొందాలంటే ఈ నెల 13న జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగనన్నను గెలిపించాలన్నారు. జగనన్న ప్రతినిధులుగా రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. దేవరపల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులు, పార్టీ నాయకులు ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆధ్వర్యంలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూలజల్లు కురిపించారు.

జగనన్న ఇల్లు.. సంతోషాల హరివిల్లు

- నెరవేరిన పేదల సొంతింటి కల
- 11,083 మందికి స్థలాల పంపిణీ
- అందులో పూర్తయినవి 3,008 ఇళ్లు

బిక్కవోలు: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతమయ్యాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ ఇళ్లు పథకాన్ని అమలు చేశారు. పేదలకు స్థలాలు కేటాయించారు. ఎన్నో ఏళ్లగా అద్దె ఇళ్లల్లో అవస్థలు పడుతూ కాలం వెళ్లదీస్తున్న వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో 11,083 మంది ఇంటి స్థలాలు అందించారు. వాటిలో 3,008 మంది పూర్తి స్థాయి నిర్మాణం చేసుకున్నారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన జగనన్న కాలనీలు ఊళ్లను తలపించేలా గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. కాలనీల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల పనులు చకచకా పూర్తయ్యాయి. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం కేటాయించిన సెంటున్నర స్థలంలో లబ్ధిదారులు ఇళ్లను అత్యంత ఆకర్షణీయంగా నిర్మించుకున్నారు.

ఇంటి రుణం వివరాలు

ఒక్కో ఇంటికి రూ.1,80,000 మంజూరుతో పాటు అదనంగా డ్వాక్రా గ్రూప్ నుంచి రూ.50 వేలు మంజూరు చేస్తున్నారు. నాలుగు దశలు అధికారులు పరిశీలించిన వారికి నిధులు మంజూరు చేసి లబ్ధిదారులు వారి అకౌంట్‌కు జమ చేస్తున్నారు.

నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణ వివరాలు

మండలం	స్థలాలు	పూర్తయినవి	నిర్మాణ దశ	స్థలాలు ఉన్నవి
అనపర్తి	2,266	670	1,138	458
బిక్కవోలు	2,097	477	951	669
రంగంపేట	4,056	1,056	460	2,540
పెదపూడి	2,664	805	464	1,395
మొత్తం	11,083	3,008	3,013	5,062



బిక్కవోలులో నిర్మించిన ఇల్లు

రుణపడి ఉంటాం



మా కుటుంబానికి జగనన్న ఇల్లు మంజూరు ద్వారా శాశ్వతంగా భద్రత లభించింది. స్వగ్రామంలో ఇంటి స్థలంతో పాటు ఇంటి రుణం మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యేకు మా కుటుంబమంతా రుణపడి ఉంటాం.

– కూశం కనకదుర్గ, లబ్ధిదారి, బిక్కవోలు

పేదల పక్షపాతి సీఎం జగన్



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి. ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా అందరూ జీవించాలనే లక్ష్యంతో ఒక సారే ఇళ్ల స్థలాలు, రుణ అర్హత పత్రాలు మంజూరు చేశారు. 17 ఏళ్ల మా సొంతిఇంటి కల నేరవేర్చారు. మాకే కాదు మా లాంటి పేదలకు అందరికి తీరింది.

– ఉరిసి చక్రవేణి, లబ్ధిదారి, బలభద్రపురం

నా కల నెరవేరింది



15 ఏళ్లగా సొంత ఇంటి కొసం ఎదురుచూస్తున్నాము.ఆ కల నేటి ప్రభుత్వం నేరవేరింది.కూలీ పనులు చేస్తూ కుటుంబాని పోషించుకోవడం కష్టంగా ఉండేది. అలాంటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మా కష్టాలు తీరాయి. సొంతిల్లు కల నేరవేరింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రుణపడి ఉంటాం.

– కొవ్వూరి అనంతలక్ష్మి, లబ్ధిదారి, కాపవరం

ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు



రాజానగరం బస్టాండ్ వద్ద ప్రదర్శన ఇస్తున్న వరంగల్ కళాకారులు

రాజానగరం: ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు అనేక రకాలుగా ప్రచారాలు నిర్వహిస్తూ ఉంటారు. వరంగల్ నుంచి వచ్చిన కొంతమంది 'నవరంగ్' కళాకారులు నియోజకవర్గంలో ఇస్తున్న ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. నియోజకవర్గంలో గడచిన ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రధాన కూడళ్లలో ఈ ప్రదర్శనలు ఇస్తున్నారు. నవరత్నాలతో జరిగిన అభివృద్ధిని గుర్తుచేస్తున్నారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, ఇవన్నీ మరికొంతకాలం కొనసాగాలన్నా, పేదల సంక్షేమం అమలు జరగాలన్నా మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని సూచిస్తున్నారు. అందుకు అందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను చైతన్యపరుస్తున్నారు.

సూర్యనారాయణరెడ్డికి ఆప్కో చైర్మన్ మద్దతు



పెదపూడి ప్రచారంలో సూర్యనారాయణరెడ్డిని కలిసి మద్దతు పలుకుతున్న ఆప్కాబ్ చైర్మన్ చిరంజీవి

అనపర్తి: స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి ఆప్కో చైర్మన్, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి మద్దతు పలికారు. పెదపూడిలో ఎన్నికల ప్రచారంలో ఉన్న డాక్టర్ సూర్యనారాయణరెడ్డిని చిరంజీవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జగనన్న చేనేతల అభివృద్ధి కోసం చేసిన మంచిని దృష్టిలో ఉంచుకొని స్థానిక నాయకుడు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే డాక్టర్ సూర్యనారాయణరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో చేనేత విభాగం రీజనల్ కోఆర్డినేటర్ పెనుగొండ శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు పంపన రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు బళ్ల పరమేష్, జాన గణేష్, కార్యదర్శి పప్పు సింహాచలం, వియ్యూరు వీర్రాజు, హసన్‌బాద, ఆదివారపుపేట, అద్దంపల్లి చేనేత సొసైటీ అధ్యక్షులు దొంతంశెట్టి సత్యప్రకాష్, అర్ధనందేశ్వరావు, పరమేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి
- సంపరలో ఆదిలక్ష్మి ఇంటింటా ప్రచారం



సంపరలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి

పెదపూడి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అన్నారు. సంపర గ్రామంలో ఆదివారం ఆదిలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఆమెకు ఘనం స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తన భర్త ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపీగా గూడురు శ్రీనివాసును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, పెదపూడి, అనపర్తి జెడ్పీటీసీ సభ్యులు పేపకాయల వెంకటలక్ష్మి, సత్తి గీతా వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వర రావు, నాగిరెడ్డి వీరవెంకటసత్యనారాయణ, పి.పద్మ, సంజన, అద్దంకి భద్రం, అద్దంకి బాబులు, మట్టా దేవా తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి

చినకొండేపూడిలో వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం



చినకొండేపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీతానగరం: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నే అని, స్థానిక ప్రజలు సీలింగ్ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామంటున్నారని చినకొండేపూడి వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. ఆదివారం చినకొండేపూడిలో సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సత్తిపండు రాజు, వైస్ ఎంపీపీ-1 ముదునూరి సురేష్‌రాజు, పోలినాటి ఈశ్వరుడు, ముదునూరి రామకృష్ణరాజు తదితరులు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజాలను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థిస్తూ కరపత్రాలను అందించారు. ప్రతి ఇంటికి వెళ్లి పేరు పేరునా పిలుస్తూ ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద విశేషమైన స్పందన వస్తోందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన కుటుంబాల వారు వైఎస్సార్ సీపీకే తమ ఓటు అని బాహాటంగా చెబుతున్నారన్నారు. పార్టీ నాయకులు యర్రంశెట్టి బాబులు, కోనే శ్రీను (ఇంద్ర), ముదునూరి సుబ్రహ్మణ్యం, వడ్లమూరి రవివర్మ, మేడిశెట్టి చిన్నికృష్ణ, చిడిపి బంగారయ్య, మురార్జీ పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ

జాతరలా ఎన్నికల ప్రచారం



రాజానగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజానగరం: సార్వత్రిక ఎన్నికల ప్రచారం నియోజకవర్గంలో జోరందుకుంది. ఈ నెల 13 పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. వీటిలో ఇతరుల కంటే వైఎస్సార్ సీపీ ముందంజలో ఉంది. రెట్టించిన ఉత్సాహంతో ప్రచారంలో పాల్గొంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల హడావుడితో జాతరను తలపించేలా ఎన్నికల ప్రచారం జరుగుతోంది. సూర్యారావుపేట, రాజానగరంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సిటింగ్ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రచార రథంపై నిలబడి ముకుళిత హస్తాలతో ప్రజలకు అభివాదం చేస్తూ, ఈ సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు చేసి, తమ విజయానికి తోడ్పడాలంటూ విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగారు. గడచిన ఐదేళ్లలో ప్రభుత్వపరంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, జగనన్న పాలనకు మరోసారి అవకాశం ఇవ్వాలని, సంక్షేమ పాలన రాష్ట్రంలో కొనసాగేలా తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లకు గుమ్మడి కాయలతో దిష్టిని తీసి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు జేజేలు పలికారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే అజెండాగా..

ఈ ఎన్నికలలో తాము ప్రజా సంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముందుకు వెళ్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ప్రతిపక్షాలు మాత్రం అధికార దాహంతో ఏదోఒక విధంగా పదవులు పొందాలనే ఆలోచనలతో, ప్రజలను తప్పుడు వాగ్దానాలతో ఏమార్చాలని చూస్తున్నాయని ఆరోపించారు. అయితే ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలుసని, ఎవరికి ఓటు వేయాలో వారు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. గడచిన ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు సామాజిక పింఛన్లను ప్రతి నెలా ఒకటో తేదీనే వారి ఇంటికి వెళ్లి అందించేవారన్నారు. ఆ ప్రక్రియను కొనసాగనివ్వకుండా ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించడంతోనే రెండు నెలలుగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు పింఛన్లు పొందడానికి నానాయాతనలు పడవలసి వస్తోందన్నారు. చంద్రబాబు అండ్‌కోకి గాని ఓటు వేస్తే ఈ యాతనలు, ఇబ్బందులు కొనసాగుతాయని, అదే ఫ్యాను గుర్తుకు ఓటు చేస్తే సంక్షేమ పథకాలు చెంతకే వస్తాయనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రభుత్వ పాలన కూడా ప్రజల ముంగిటకు తీసుకువచ్చింది జగనన్న ప్రభుత్వమనే విషయాన్ని ఒకసారి గుర్తుచేసుకుని ఓటు వేయాలని జక్కంపూడి రాజా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆవేశంతో కాదు ఆలోచించి ఓటు వేయాలని, మీ భవితను మీరే నిర్ణయించుకోవాలన్నారు.

జగనన్నకు మరోసారి పట్టం కడదాం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- పెదపూడిలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



పెదపూడిలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: పేదలకు మేలు చేసిన జగనన్నకు మరోసారి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రిగా పట్టం కడదామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే ఇంటింటా ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఆయనకు పార్టీ శ్రేణులు, ప్రజలు శాలువాలు కప్పి గజమాలలతో సత్కరించారు. అడుగడుగునా ప్రజలు పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, అప్కో చైర్మన్ గంజి చిరంజీవి, కాకినాడ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పంపన రామకృష్ణ కలిసి ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన మళ్లీ అమలు జరగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని పేద ప్రజల చెంతకు చేర్చింది, నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం జగనన్నకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే టీడీపీ నాయకులను నమ్మవద్దన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడురు శ్రీనివాసును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ విప్, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గా ప్రసాద్, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పప్పు సింహాచలం, పీఏసీఎస్ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, సామాజిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ ప్రతినిధి కాకర సాయిబాబు, కాకర చందు, చేవ శ్రీనివాసు, గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు, పార్టీన నాయకులు గార్లపాటి అశోక్, దొండపాటి దావీదు, అందుగుల అబ్బు, పంపన రమణ, కక్కల వీరవెంకటసత్యనారాయణ, సిమ్మ శ్రీను, పొలవరపు బుచ్చి, కాకర రాము, యూత్, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలపై మోదీ ప్రకటన చేయాలి

వైఎస్సార్ సీపీ నాయకుడు విశ్వేశ్వరరెడ్డి డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ: ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభకు సోమవారం రాజమహేంద్రవరం విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై ప్రకటన చేయాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణం శంకుస్థాపనకు వచ్చిన మోదీ చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టి ఇచ్చి వెళ్లారు తప్ప, రాజధాని నిర్మాణానికి ఏమాత్రం సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి సాక్షిగా అద్భుతమైన రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోదీ మాట నిలబెట్టకోలేదన్నారు. మోదీకి రాముడుపై తప్ప, వేంకటేశ్వర స్వామిపై భక్తి కనిపించడం లేదన్నారు. విభజన హామీలలో భాగంగా అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటు, విశాఖ రైల్వే జోన్ వంటి హామీలను ఇచ్చి విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటు చేసి ఉంటే ఇప్పటికే ఇక్కడ ఐటీ రంగం, సినీ పరిశ్రమ ఎంతగానో అభివృద్ధి చెంది ఉండేవని వెల్లడించారు. రాజమహేంద్రవరం వస్తున్న ప్రధానమంత్రి ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, పోలవరం నిర్మాణం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

కొట్టి, బెదిరించినందుకు కేసు

సీతానగరం: మండలంలోని ఇనుగంటివారిపేటకు చెందిన వరద తరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండాటి దుర్గాప్రసాద్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై టి.రామకృష్ణ ఆదివారం తెలిపారు. తరుణ్ తన సెల్‌ఫోన్ స్టేటస్‌లో రాజకీయంగా అభ్యంతరకరమైన వీడియో పెట్టడంతో ఆగ్రహించిన దుర్గాప్రసాద్ కొట్టి, బెదిరించడంతో తరుణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

జగన్‌తోనే పేదల సంక్షేమం



కోటపాడులో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

రంగంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, పేదలకు పూర్తి స్థాయిలో పథకాలు అందాయని కోటపాడు గ్రామ సర్పంచ్ గవరసాని లక్ష్మీదుర్గరాజు, ఎంపీటీసీ సుంకర అప్పారావు అన్నారు. ఆదివారం గ్రామంలో పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోటపాడు గ్రామంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలను వివరించి మళ్లీ అవి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి రాజమహేంద్రవరం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి ఈ ఎన్నికల్లో కోటపాడు గ్రామం నుంచి అధిక మెజారిటీ అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గవరసాని వెంకటరమణ, వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు జల్లూరి చిన్న, బూత్ కమిటీ కన్వీనర్ సోమిశెట్టి వీరబాబు, మండల అధికార ప్రతినిధి గంధం వీరబాబు, నాయకులు గుగ్గిల వెంకటేశ్వర్లు, ఉల్లి సురేష్, కర్రి బాబులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో కాపులకు ప్రాధాన్యం

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ కాపులకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు, రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. స్థానిక చెరుకూరి కల్యాణ మంటపంలో ఆదివారం నగర కాపు సంఘం అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్ అధ్యక్షతన కాపుల ఆత్మీయ సభ జరిగింది. ఈ సభలో ముందుగా నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ కాపులకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే కాపులంతా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను సీఎం చేయడానికి మార్గాని భరత్‌ను సిటీ ఎమ్మెల్యేగా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను ఎంపీగా గెలిపించుకుంటామన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కాపులకు జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్‌లో సీట్లు కేటాయించాలని, నామినేషన్ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. గత టీడీపీ పాలనలలో కాపు జాతి నాయకుడు వంగవీటి మోహనరంగా హత్య జరిగిందని, కాపుల రిజర్వేషన్ కోసం పోరాడిన ముద్రగడ పద్మనాభాన్ని తీవ్రంగా అవమానించారని, తుని రైలు దహనం కేసుల్లో కాపులను తీవ్రంగా ఇబ్బందులు పాలుచేశారని గుర్తు చేశారు. కాపుల చిరకాల కోరికైన కాపు కల్యాణ మంటపం నిర్మాణానికి స్థలం కేటాయించి సహకరించాలని నందెపు శ్రీనివాస్, నగర వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి కోరారు. కల్యాణ మంటపం నిర్మాణానికి తన వంతుగా రూ.10లక్షల విరాళాన్ని అడపా శ్రీహరి ప్రకటించారు. కాపులకు మేలు చేసిన వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు.

రెండేళ్లలో నగర స్వరూపం మారుస్తా..

ఈ సందర్భంగా మార్గాని భరత్‌రామ్ స్పందిస్తూ కాపు కల్యాణ మంటపానికి స్థలం కేటాయింపునకు గతంలోనే ప్రయత్నించామన్నారు. ఆవరోడ్డులో 1,800 గజాల స్థలాన్ని గుర్తించి కేటాయించడానికి కృషి చేశామని, అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రయత్నం ఫలించలేదన్నారు. ఈ ఎన్నికల్లో కాపులకు ఏ పార్టీ ఎక్కువ సీట్లు కేటాయించిందో బేరీజు వేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెండేళ్లలోనే నగర స్వరూపాన్ని మార్చి చూపిస్తానన్నారు. నగరంలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ తాను మేనిఫెస్టో ప్రకటించానన్నారు.

క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు

అనపర్తి: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.మాధురి తెలిపారు. ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అనపర్తి శ్రీరామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాగంణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓలు, ఏపీవోలు, అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఇతర అత్యవసర శాఖల సిబ్బంది ఈ నెల 7న రాజమహేంద్రవరం పిడింగొయ్యిలో ఉన్న ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్, న్యూ కాంపస్‌లో, జిల్లా స్థాయిలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది, మైక్రో అబ్జర్వర్స్ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోనూ, 8న నియోజకవర్గ స్థాయిలో ఓపీఓలు, సెక్టార్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు అనపర్తి జీబీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని ఆర్‌ఓ తెలిపారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోలేని వారి ఈ నెల 9, 10, 11 తేదీల్లో అనపర్తి ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా 85 ఏళ్ల పైబడిన ఓటర్లు, దివ్యాంగులకు రెండో విడత హోం ఓటింగ్ ప్రక్రియ ఈ నెల 8న నిర్వహిస్తామని తెలిపారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

బిక్కవోలు: ఊలపల్లిలో పెద్ద వంతెన వద్ద ఉన్న భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం తొమ్మిదో వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు.

గ్రామాలలో జోరుగా ఎన్నికల ప్రచారం



సింగవరం ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజా, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. సింగవరంలో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన కార్యకర్తలను సాదరంగా ఆహ్వానించారు. సీతానగరం లంకూరులో పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబు, సర్పంచ్ కోండ్రపు ముత్యాలు, మండల ఆర్బీకె చైర్మన్ వలవల వెంకట్రాజు, ఉపసర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ పాల్గొన్నారు. నల్గొండ ఎస్సీ పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పురందేశ్వరి ప్రచారం

మధురపూడి: బీజేపీ ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి శనివారం కోరుకొండ మండలంలోని గాడాల, బూరుగుపూడి, గాదరాడ, కోటికేశవరం, రాఘవపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అయోధ్యలో రాముని దేవాలయాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా బత్తుల బలరామకృష్ణకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బత్తుల బలరామకృష్ణ, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, బీజేపీ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, ఏపీఆర్ చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రుని కల్యాణం

పెదపూడి: కుమారప్రియం గ్రామంలో నిత్యం భక్తులతో పూజలందుకుంటున్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఉదయం స్వామి వారికి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. కల్యాణంలో నున్న వీర్రాజు వారి కటుంబ సభ్యులు పీటలపై కూర్చున్నారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

సెబ్ విస్తృత దాడులు

రాజమహేంద్రవరం రూరల్: జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆఫీసర్ పిట్టా సోమశేఖర్ ఆదేశాల మేరకు శనివారం రాజానగరం మండలం సూర్యారావుపేటలో సెబ్ సౌత్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.హనుశ్రీ, సిబ్బంది విస్తృత దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక కేసు నమోదు చేసి, 80 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. సూర్యారావుపేటకు చెందిన మార్గాని పెద వీర్రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

రైతు కులాసా.. ఉందిలే భరోసా

- వ్యవసాయ సేవలకు కేంద్రంగా ఆర్బీకేలు
- రంగంపేట మండలంలో 19 రైతు భరోసా కేంద్రాలు
- ఒక్కో ఆర్బీకే భవన నిర్మాణానికి రూ.21.8 లక్షలు



పెదరాయవరంలో రైతు భరోసా కేంద్రం

రంగంపేట: రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోంది. రైతులకు కావాల్సిన సేవలన్నీ గ్రామ స్థాయిలో ఉండేలా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. వ్యయప్రయాసలకు గురవకుండా అన్ని రకాల సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఈ కేంద్రాల నిర్వహణకు శాశ్వత భవనాలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించి ప్రతీ గ్రామంలో రైతు భరోసా కేంద్రాల భవనాలు నిర్మించింది.

ప్రయోజనాలు ఇవీ

మండల కేంద్రాలకు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా ఎవరి గ్రామంలో వారు వ్యవసాయ రంగ సేవలను పొందొచ్చు. ప్రతి ఆర్బీకే సెంటర్‌లో రైతు సహాయకులను నియమించి సాగు విషయంలో సలహాలు, సందేహాలను నివృత్తి చేసేలా సిబ్బందిని నియమించారు. ధాన్యం ఆర్బీకేల నుంచే కొనుగోలు, ఎరువులు, పురుగు మందులు అన్నీ చేసేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంతో రైతులకు మేలు జరిగింది.

ఒక్కో నిర్మాణానికి రూ.21.8 లక్షలు

రంగంపేట మండలంలో 19 ఆర్బీకే భవనాల నిర్మాణం చేయాల్సి ఉండగా ఒక్కో భవనానికి రూ.21.8 లక్షలు చొప్పున మొతం నాలుగు కోట్ల రెండు వేల రూపాయల నిధులు మంజూరయ్యాయి. భవన నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ సత్వరమే పూర్తి చేయడంతో నిర్మాణాలు వేగంగా పూర్తయ్యాయి. దీంతో రైతులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, కోటపాడు, సింగంపల్లి, నల్లమిల్లి, దొడ్డిగుంట, సుభద్రంపేట, వెంకటాపురం, ముకుందవరం, వీరంపాలెం, ఈలకొలను, ఎస్టీరాజాపురం, వడిశలేరు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల భవనాలు ప్రారంభించడం జరిగింది.

అందుబాటులోకి భవనాలు



రంగంపేట మండలంలో ఆర్బీకే భవన నిర్మాణాల విషయంలో నాణ్యతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యమిచ్చింది. ప్రభుత్వం ఆర్బీకే భవన నిర్మాణాల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించి, ఆర్బీకే సెంటర్లకు సొంత భవనాలు నిర్మించారు.

– కమ్మనత్తి శ్రీనివాసరావు, ఏఈ, పంచాయతీరాజ్, రంగంపేట

ఆర్బీకేలు రైతులకు వరం



గత ప్రభుత్వాల హయాంలో రైతులను పట్టించుకున్న నాథులే లేరు. సలహాలు, సూచనలు ఇవ్వాలన్నా మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఆర్బీకే సెంటర్లు పుణ్యమా అంటూ రైతుల వద్దకే రైతు సేవలు వచ్చాయి. మరోమారు రైతు పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డికే రైతుల మద్దతు.

– పేపకాయల రాంబాబు, జెడ్పీటీసీ, రంగంపేట

ఎంతో ఉపయోగం



రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. వీటిలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నుంచి పండించిన పంట అమ్మకం వరకూ సూచనలు, సలహాలు అందిస్తున్నారు. పంట రుణాలు, ఇన్సూరెన్స్, గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఆర్బీకే సిబ్బంది రైతులకు సహాయపడుతున్నారు.

– నలమాటి భీముడు, రైతు, వడిశలేరు

వాహనాల తనిఖీ



రాపాక - కోటికేశవరం రోడ్డులో కారును తనిఖీ చేస్తున్న అధికారి

సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో వాహనాలను శనివారం అధికారులు తనిఖీ చేశారు. రాపాక – కోటి కేశవరం రోడ్డులో వాహనాలను నిలిపి క్షుణంగా పరిశీలించారు. తనిఖీ నిర్వహించే సమయంలో ఫొటోలు, వీడియోలు తీశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రోడ్డుపై పయనించే వాహనాలను, రాజమహేంద్రవరం – సీతానగరం రోడ్డులో కూడా వాహన తనిఖీలు చేశారు. అనంతర విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో డబ్బు తీసుకువెళ్లేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయన్నారు. ప్రజలు రూ.49,999 వరకు నగదు తీసుకువెళ్లవచ్చని, రూ 50 వేలు పైబడి ఉంటే ఆధారాలు చూపాలన్నారు. అలాగే రూ 10 వేల పైబడి విలువగల ఆర్టికల్స్ కొనుగోలు చేస్తే తగిన రశీదులు, ఆధారాలు చూపాలని అన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టే సామగ్రి, నగదును తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ల్యాండ్ యాక్ట్‌పై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం



పాలచర్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- జోరుగా ఎన్నికల ప్రచారం

రాజానగరం: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ప్రజలను మభ్యపెట్టేలా టీడీపీ, జనసేన, బీజేపీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని పాలచర్లలో రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలిసి శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, హక్కుదారులకు మేలు చేకూర్చడం కోసమే ప్రభుత్వం ఈ యాక్ట్‌ని తీసుకువచ్చిందని వివరణ ఇచ్చారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న బీజేపీ కేంద్ర స్థాయిలో నీతి అయోగ్ ద్వారా అన్ని రాష్ట్రాలలోను ఈ చట్టాన్ని అమలు చేయాలని సిఫార్సులు చేస్తూనే ఇక్కడ బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజలు అనుభవించడానికి ఇచ్చిన పట్టాలపై లబ్ధిదారుడికి సర్వహక్కులు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. పాలచర్లతోపాటు కోరుకొండ మండలం జంబూపట్నం, రాఘవపురంలోనూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై ఆయా గ్రామాలకు చేరుకుని, గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలలో మీకిచ్చే రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. గడచిన ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని వివరిస్తూనే ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గురించి కూడా గుర్తు చేశారు. ఈ పథకాలన్నీ కొనసాగాలి, పేదలకు సంక్షేమ ఫలాలు నిర్విరామంగా మరికొంతకాలం అందాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై టీడీపీ, జనసేన నేతలకు సరైన అవగాహన లేకుండా మాట్లాడుతూ, ప్రజలను తికమకపెట్టి ఓట్లు పొందాలని చూస్తున్నారని విమర్శించారు.అమరావతిలో భూకబ్జాలకు పాల్పడి, భూ బకాసురులుగా వ్యవహరించిన చంద్రబాబు అండ్‌కోకు అటువంటి ఆలోచనలే వస్తాయన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి
- చంద్రేడులో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు



చంద్రేడులో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని ఇదే ఒరవడి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చంద్రేడు గ్రామంలో సర్పంచ్ జాస్తి వెంకట పద్మావతి సత్తిబాబు, ఎంపీటీసీ కంటిపూడి శేషారత్నం గంగరాజు ఆధ్వర్యంలో శనివారం టీడీపీకి చెందిన అండిబోయిన దుర్గాప్రసాద్, అండిబోయిన నాగార్జున, అండిబోయిన మణిబాబు, కె.నాని, ఎం.వంశీ, కె.మణి, కె.శివ, అండిబోయిన మణికుమార్, అండిబోయిన చందు, అండిబోయిన రవికుమార్, ఎ.రామకృష్ణ, కె.కార్తీక్‌కుమార్, ఎం.శివ, ఎం.రాము, ఎం.దుర్గాప్రసాద్, జె.దుర్గాప్రసాద్, బి.శివ, దమ్ము దనయ్య, బి.వీర్రాజు, కర్రి నాగేశ్వరరావు, కనికెళ్ల సూరిబాబు, బొంతు గంగరాజు, గొల్లపల్లి అప్పన్న, నూకతట్టు వెంకట్రావు, కె.చిన మునలయ్య, కల్లు పుత్రయ్య, కారి వీర్రాజు, నొక్కు పెద మునలయ్య, కందికట్ల సాయి, వడిశల వీరబాబు, కొప్పుల వీరాస్వామి, వి.పండు, కె.రవికుమార్, టి.రత్నం, ఎస్.వెంకటలక్ష్మి, కె.రత్నం, ఎస్.సుజాత, వి. మేరి, ఎస్. నాగమణి, ఎస్.పాప, ఆర్.మేరి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలు, తమ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిపై ఆకర్షితులమై వైఎస్సార్ సీపీ చేరామని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి



పుణ్యక్షేత్రంలో ప్రచారం చేస్తున్న సుకీర్తి

రాజానగరం: వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజా, ఎంపీగా డాక్టర్ శ్రీనివాస్‌ను గెలిపించాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ కో కన్వీనర్ జక్కంపూడి గణేష్ భార్య సుకీర్తి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పుణ్యక్షేత్రంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాజా చేసిన కృషిని వివరించారు. జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు.

జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి
- కరకుదురులో ఇంటింటా ప్రచారం



కరకుదురు గ్రామంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఆదిలక్ష్మి

పెదపూడి: మోసపూరిత మెనిఫెస్టో, వాగ్దానాలతో అధికారంలోకి రావాలని చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని, ప్రజలు చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అన్నారు. కరకుదురు గ్రామంలో శనివారం ఆదిలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు ప్రతి గడపలో మహిళలు హారతిలిచ్చి, శాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తన భర్త ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచిని చూసి ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్‌కు రెండో సారి పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యేగా తన భర్త సూర్యనారాయణరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా గూడురు శ్రీనివాసును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, పెదపూడి, అనపర్తి జెడ్పీటీసీ సభ్యులు పేపకాయల వెంకటలక్ష్మి, సత్తి గీతా వరలక్ష్మి, సర్పంచి వుంద్రు చంద్రకళ, వైస్ ఎంపీపీ కర్రెడ్ల వెంకన్నబాబు, హితకారిణి సమాజం డైరెక్టర్ వుంద్రు సత్యనారాయణ, పి.పద్మ, సంజన, వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ పెమ్మనబోయిన గోవిందరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మాధవ, రామకృష్ణ చౌదరి, రాజు, బుల్లిరాజు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించండి

అనపర్తి: గత ఐదేళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పాలన మరోసారి కావాలంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సొంత వూరు మండలంలోని పొలమూరులో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలకారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగనన్న రాష్ట్రంలో స్వర్ణయుగ పాలనను అందించారన్నారు. అధికారం కోసం టీడీపీ, కూటమి నేతలు తమ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, వీటిని ఎవ్వరూ నమ్మరాదని సూచించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చడంతోపాటు జనరంజక పాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి, జెడ్పీటీసీ మాజీ ప్రతిపక్ష నాయకుడు సత్తి రామారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ గుడాల ధనలక్ష్మి, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

ఫ్యానుకి ఓటేస్తేనే మళ్లీ పథకాలు



పెదపూడిలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

- మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి
- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- పెదపూడిలో ఎన్నికల ప్రచారం

పెదపూడి: మళ్లీ ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి, తనకు గతంలో వచ్చిన 55,208 మెజార్టీకంటే అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో శనివారం ఆయన ఇంటింటా ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఆయనకు పార్టీ శ్రేణులు, ప్రజలు శాలువాలు కప్పి గజమాలలతో సత్కరించారు. అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలు కులాలు, మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. పేదరికమే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీకి దక్కుతుందన్నారు. ప్రతి కుటుంబానికి మంచి జరిగిన వారందరు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని రెండోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడురు శ్రీనివాసును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నాన్నారు. అందరు ఫ్యానుగుర్తుపై ఓట్లు వేసి సీఎంగా జగనన్నకు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, సామాజిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ ప్రతినిధి కాకర సాయిబాబు, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పప్పు సింహాచలం, పీఏసీఎస్ డైరెక్టర్ పందిరి సూరిబాబు, మండల రైతు విభాగం కన్వీనర్ మార్ని వెంకట్రావు, మండల చేనేత విభాగం కన్వీనర్ తిప్పాన వెంకటరమణ, వైఎస్సార్ సీపీ యూత్, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

6, 8 తేదీలలో పోలింగ్ సిబ్బందికి శిక్షణ

రాజానగరం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గానికి నియమించిన పీఓ, ఏపీఓ, ఓపీఓలకు పాలచర్లలోని బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 6, 8వ తేదీల్లో శిక్షణ కార్యక్రమం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణి తెలిపారు. 6న పీవో, ఏపీవోలకు, 8న ఓపీఓలకు ఉదయం 7.30 సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. దీనితో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా అదే ప్రాంగణంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిక్షణకు హాజరైన ఎన్నికల సిబ్బంది తమకు ఇచ్చిన పోస్టల్ బ్యాలెట్‌ను ఈ ఫెసిలిటేషన్ సెంటర్‌లో వేయవచ్చన్నారు. నియోజకవర్గంలోని సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాలలో 216 పోలింగ్ కేంద్రాల నుంచి ఓటర్లు ఓటు చేసేందుకు వీలుగా 285 బ్యాలెట్ యూనిట్లు, 285 కంట్రోల్ యూనిట్లు, 310 వీవీ పాట్లను సిద్ధం చేశామన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అందరి అభివృద్ధి

- ఎమ్మెల్యే రాజా భార్య రాజశ్రీ
- గాదరాడలో ఎన్నికల ప్రచారం

మధురపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అందరి అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా భార్య రాజశ్రీ అన్నారు. కోరుకొండ మండలం గాదరాడలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.8 కోట్లతో గాదరాడను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మరింత అభివృద్ధి జరగాలంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజాను గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో సచివాలయాలు ఏర్పాటు చేసి, ప్రతి సచివాలయానికి ఉద్యోగులను నియమిస్తే, ఎన్డీయే కూటమి నాయకులు తమ ప్రసంగాల్లో జగన్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వలంటీర్లను తొలగించిన చంద్రబాబు అవ్వా, తాతలకు పింఛను అందడం ఆలస్యమయ్యేలా చేశారని విమర్శించారు.



గాదరాడలో మహిళతో మాట్లాడుతున్న జక్కంపూడి రాజశ్రీ